

# సంరక్షణార్థం

**బిట్రగుంట సాయిబాబా**

అగ్రహారం నడిబొడ్డున...?

ఓ పెద్ద ఇల్లు. ఆ ఇంటి పంచలో, పడక్కుర్చీలో ఓ ముసలాయన కూర్చొని తాపీగా ఫిల్టర్ కాఫీ తాగి, 'బ్రేవ్' మని త్రేన్చాడో మాటు.


ఆ దరిమిలా.. దున్నపోతు బ్రాండ్ నస్యాన్ని దిట్టంగా ముక్కులోకి ధట్టించాడు.

ఆ తరువాయి.. ముందు నెమ్మదిగా మొదలేసి, క్రమేపి ఎక్కిళ్ళు పెట్టి ఏడవసాగాడు.

ఇంతకూ... ఆ ముసలాయనెవరు...? వారే!.. వేదమూర్తులు ముచ్చట్ల మృత్యుంజయావధాన్లుగారు.

మరైతే.. అవధాన్లగారు ఏడ్చేదెందుకట..!? వేచి చూద్దాం!

కాగా.. శ్రీ అవధాన్లగారు ఆపకుండా నిరవధికంగా పావుగంట జల్సాగా ఏడ్చిపారేసి తదనంతరం బిగ్గరగా "...ఒరేయ్ కిష్టబ్బాయ్! అదేమన్నా కనిపించిదట్రా!" అని పెంకులెగెరేట్టు కేక పెట్టాడు.




"... దానికోసమే కదు నాన్నా వెతుకుతూంది. నువ్వసలే నెత్తురు పోటు మనిషివి. అనవసరంగా కంగారు తిని హైరానా పడకు" ఇంట్లో నించి తిరుగు కేక పెట్టాడు అవధాన్లగారి కొడుకు కృష్ణమూర్తి.

కొడుకు కేక విన్న అవధాన్లగారికి ఉక్రోషంతో పొట్ట ఉబ్బి "ఇంకా ఏం వెదకడంరా. దవుర్‌ర్‌ర్ భాగ్యపు దద్దమ్మల్లారా! నాకు తెల్సురా! 'అది' ఇహ కనపడే మాట కల్ల! హమ్మో! హమ్మో!.. ఆస్తిపోతే రాబట్టవచ్చుగాని 'అది'పోతే ఇంకేమున్నా వుందిట్రా పింజారీ గాడిదెల్లారా!" అంటూ పైషడ్జంలో ఏడుపును కంటిన్యూ చేసారు అవధాన్లవారు.

గదిలో 'దాని' కోసమే వెతుకుతున్న క్రిష్ణమూర్తి భార్య రుక్మిణమ్మకు మామగారైన అవధాన్లగారి కంగారుకు కాస్త విసుగేసి "చూడండి మావయ్యగారూ! మీరుకాస్త నిమ్మళంగా వుండండి! మేం వెతుకుతున్నాంగా! రేపటి లోపల తప్పకుండా 'అధి' కనిపించి తీరుతుందని నాకు ఘట్టి నమ్మకంగా వుంది!" అంది.

కోడలి మాటలకు మరీ రెచ్చిపోయిన అవధాన్లవారు "చూడు కోడలు పిల్లా! నా గొంతులో ఊపిరుండగా 'అది' కనిపించదని నాక్కూడా బొచ్చెడు నమ్మకంగా వుంది తల్లీ! ఇంకేముంది! అంతా సర్వనాశనమైపోయింది! అయినా ఇంట్లో ఇన్ని దిక్కుమాలిన వస్తువులుండగా 'దాంతోనే' ఎవరికేం పనొచ్చిందర్రా!' 'అది' లేకుండా 'రేపు మా నాయనగారి తద్దినం ఎలా పెట్టేదిరా దేవుడో!" అంటూ పెడబొబ్బలు పెట్టసాగారు అవధాన్లుగారు.

ఇంతకూ అసలు విషయమేందంటే ఆ మరుసటి రోజున మన హీరో మృత్యుంజయావధాన్లు ఆయన పితృదేవుడు ముచ్చట్ల ముచికుంద మాంపాహిగారికి తద్దినం పెట్టాలి. కాగా... తద్దినం సక్రమంగా పెట్టడానికి ఇంట్లో వాళ్ళు వెతికే ఆ 'వస్తువు' కావాలి! 'అధి' లేందే తద్దినం పెట్టకూడదు!

పెట్టినా ఫలితం దక్కదు!

దాంతోపాటు వచ్చిం తరువాత మృత్యుంజయావధాన్లు ఠంచనుగా నరకానికి తగలడాల్సి వస్తుంది.

మరి.. ఇంతకూ ఆ విలువైన వస్తువేంది? అది లేకుండా తద్దినం ఎందుకు పెట్టకూడదు?

అదో దారుణమైన రహస్యం! ఆ రహస్యాన్ని రాబట్టాలంటే పదిహేనేళ్ళ క్రిందట ఆ కొంపలో జరిగిన ఒక హత్యను గురించి చెప్పాలి.

ఫిఫ్టీన్ ఇయర్స్ ఎగో..!?

ఆ రోజు కూడా మన హీరో అవధాన్లు తన తండ్రికి తద్దినం తగలెడుతున్నాడు.

కాగా.. అవధాన్లు శుభ్రంగా స్నానం చేసి, దొడ్లో దొండపాదు మీద ఆరేసిన మడి పంచెను తీసుకోవడానికని వెళ్ళి కాలుజారి బోర్లపడ్డాడు.

అదే సమయానికి దొండ పండు తింటున్న ఓ ఉడుత అవధాని తాలూకు భారీ శరీరం కింద పడి పచ్చడి పచ్చడై దుర్మరణం చెందింది.

ఈ విధంగా అవధాన్లు శ్రీరాముడికి ప్రియాతి ప్రియమైన జంతురాజం ఉడతను మహాదారుణంగా హత్య చేసాడు.

ఇంకేముంది! క్షణాల మీద ఆ హత్యాకాండను గురించి రకరకాల వ్యాఖ్యానలు ఊరంతా కలరా రోగంలా వ్యాపించాయి.

శ్రద్ధగా పెట్టాల్సిన శ్రాద్ధం రోజున అవధాన్లు ఉడతను చంపి మహాపాపం చేశాడు.


ఆ రోజు సాయంత్రం ఊరిబైట గుళ్ళో మహాజ్ఞానులంతా చేరి ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ పెట్టి ఉడతను చంపిన పాపానికి అవధాన్లకు ఫ్యూచర్‌లో ఏ దుర్గతి పడుతుందని అమిత ఛండాలంగా చర్చించసాగారు.

"ఏది ఏమైనా అవధాన్లగారు చేసిన ఉడుత హత్య గ్రామానికే అరిష్టం!" అన్నాడు పిల్లుట్ల పిచ్చాహరి.

"కదుమరి! ఈ హత్య కారణంగా మా అవధాన్లు బావ చచ్చిం తరవాత ఠంచనుగానున్నూ, నిర్మొహమాటంనున్నూ, విధిగానున్నూ నరకానికి బదిలీ కావలసిందే మరి!" అంటూ ఘంటాపథంగా నొక్కి వక్కాణించాడు నిమ్మతొనల నిష్టదరిద్ర దీక్షితులు.

"నరకంలో ఇనప ముక్కుల కాకులుంటాయిట.. అవి పాపుల్ని ముక్కుల్తో డొక్కల్లో పొడిచి బొక్కలు చేస్తాయిట! పాపం! ఆ బాధకు తట్టుకోలేక అవధాన్లన్నయ్య ఏ రకంగా ఏడుస్తాడో?" ధర్మసందేహం విసిరాడు. శషభిషల శనీశీరఘూనాపారి.

"అంతే కాదు శనిఖాబాయ్! నరకంలో పాపాత్ముల్ని సలసలకాగే నేర్పినగ




మూనెలో పడేసి వడియాలను వేయిం చినట్టు వేపుతారు కూడానూ!"

దీర్ఘం తీసాడు మాచికల మహానస.

ఇలా ఒక్కోరు ఒక్కోరకం వ్యాఖ్యానం చేసేసరికి అవధాన్లగారికి బి.పి రైజై కంపరం పుట్టింది.

"ఇది నేను చూడక చేసిన పొరపాటే గాని, కావాలని ఉడతగార్ని చంపలేదు బాబూ! ఈ పాపం పోవడానికేమన్నా కిటుకు చెప్పి పుణ్యం కట్టుకోండి!" అంటూ కుల పెద్ద అయిన జోరీ గల జ్యోతిర్లింగంగారి కాళ్ళమీద పడ్డారు అవధాన్లవారు.

మళ్ళీ అవధాన్లగారి పాపానికి విరుగు డును గురించి ఆలోచనలు మొదలే సారు గ్రంధసాంగులు.

"ఓ పని చేస్తే ఎలా వుంటుంది?" క్వెస్చెన్ మార్క్ ఫేస్ పెట్టాడు సిగ్గు బిళ్ళల సింగినాధం.

"ఏం పని?" అని ఇస్పెట్ జాకీ మొహం పెట్టాడు. జంతికల జలకు క్కుట రాయుడు.

"ఊరి బైట చెట్టుకింద వేంచేసి వున్న అల్వానంద స్వాములవార్ని తీసుకొచ్చి హత్యాపాతకం పోవడానికి చిట్కా అడి గితే భేషుగ్గా వుంటుందంటాను! మీరే మంటారు!?! అని ఉచిత సలహా విసిరాడు సింగినాధం.

"అద్భుతమైన ఆలోచనోయ్!" సింగి నాధాన్ని సపోర్ట్ చేసాడు. పిచ్చికల ప్రియా నంద సరస్వతి.

సింగినాధం సలహా సభవారికందరికీ నచ్చింది. "శుభస్యశీఘ్రం!" అని మర్నాడు పొద్దున అవధాన్లగారి కొంప దగ్గర మేధావుల తండా అంతా హాజరై అల్వానంద స్వాములవార్ని అతిఘనంగా తీసుకురావాలని నిర్ణయించుకున్నారు.

ముందుగా స్వాములవార్ని పల్లకీలో తీసుకు రావాలనుకున్నారు.

"పల్లకీలో తెస్తే స్వాముల వారు పది మందికీ కనిపించి చావరు! మరో పద్ధతి ఆలోచించి చావండి!" అన్నాడు చావుల చార్వాకుడు.

వెంటనే వేరే మార్గాన్ని ఆలోచించారు.

ఆ పద్ధతి ప్రకారం ముందుగా వును గుపెంట పుష్పారాయుడు వెళ్ళి వెదురు బొంగులు తెచ్చి మద్దుకత్తితో ముక్కలు చేసాడు.

తర్వాత పిప్పిపళ్ళ పీయూషమూర్తి తన శిష్యుడు వికర పిండం విరూపాక్షయ్య సాయంతో బొంగు ముక్కల్తో ఓ పసందైన పాడెను తయారు చేసాడు.

ఆపైన పానకాల పంచామృతావారి వెళ్ళి శ్రేష్ఠమైన ఆవు పంచితం తెచ్చి చల్లి పాడెను శుద్ధి చేశాడు.

దర్మిలా బెకబెకల భేతాళరావు పాడె మీద పచ్చిగడ్డి పరిచాడు మెత్తదనం కోసం.

మొత్తానికి సర్వాంగ సుందరంగా తయారైంది పాడె.

తక్షణం ఏ మాత్రం ఆలస్యం చెయ్య కుండా అందరూ కలసి పాడెను తీసు కొని మేళతాళాల్తో సహా ఊరిబైట చెట్టు కింద తిష్ఠవేసిన అల్వానందస్వాముల వారి దగ్గరికి వెళ్ళి విషయాన్ని విన్న వించుకున్నారు.

స్వాములవారు కాలాంతకుడు. చూడ్డానికి బస్టాండ్‌లో జేబులు కొట్టే కే.డి.లా వుంటాడు.

లోకమంతా ముందుకు దూసుక పోతూ వుంటే. ఇంకా అగ్రహారంలో ఇలాంటి చాదస్తులున్నందుకు లోలోపల నవ్వుకుంటూ "మీలాంటి అమాయకపు దద్దమ్మలున్నంత కాలం మా లాంటి స్వాములకు ఏ డోకాలేదురా సన్నాసు ల్లారా!" అనుకుంటూ, పాదపూజ చేసి వెయ్యిన్నూట పదహార్లు తాంబూలంలో పెడితేనేగాని అవధాన్ల తాలూకు ఉడత హత్యా పాతకం పోయే ఉపాయం చెప్ప నని భీష్మించుకున్నాడు.

సరేనని ఒప్పుకున్నారు మృత్యుంజయావ ధాన్లగారు.

వెంటనే అల్వానంద స్వాముల వార్ని పాడెమీద కూర్చోబెట్టి ఊళ్ళోకి తీసుకు రాగాసారు జనాలు.

కాగా వారిలో సగ్గుబియ్యం సన్యాసి రావులాంటి సామాన్య భక్తులు స్వామీజీ మీద భక్తి భావంతో పూలు చల్లుతూ వుంటే గప్పాల గగ్గయ్య వంటి ఘరానా భక్తులు చిల్లర డబ్బులు విసిరి తమ ఘనతను ప్రదర్శిస్తున్నారు.

ఇక భజంత్రీగాళ్ళు డోలు, సన్నాయిల మీద జల్సాగా "..సరదా సరదా సిగరెట్టు, ఇది దొరలు తాగు బల్ సిగరెట్టు!" అనే పాటను టాప్ లేచేలా వాయించి పారేస్తున్నారు.

ఇలా అల్వానందస్వాములవార్ని దర్జాగా అవధాన్ల గారింటికి తోలుకొచ్చారు.

అవధాన్లవారు స్వామీజీకి పాదపూజ చేసి వెయ్యిన్నూట పదహార్లు తాంబు లంతో సహా ముట్టజెప్పాడు.

డబ్బును చూసేసరికి స్వాములారి మొహం పంపుకొట్టిన గ్యాస్ లైట్‌లా

జిగేలంది. వెంటనే తాంబూలంతో సహా డబ్బును తీసుకొని చనువుగా మృత్యుంజయావధాన్లగారిని "ఒరేయ్ ముచ్చాయ్! ఇలా తగలడరా!" అని పిలిచాడు స్వాములు.

అతి వినయంగా దగ్గరికెళ్ళాడు అవధాన్లు. స్వాములవారు వినిపించీ వినిపించకుండా "ఫస్! దస్..!.. . భుస్!.. ఫస్!" అంటూ ఏవేవో దిక్కుమాలిన మంత్రాలు చదివి అవధాన్లగారి చెవిలో ఉడతను చంపిన పాపం పోవడానికి ఏదో ఉపాయం చెప్పాడు.

మొత్తానికి హత్యాపాపం పోయే తరుణోపాయం దొరికినందుకు అవధాన్లగారు ఆనందం పట్టలేక స్వామివారి పాదాల మీద పడి ఎక్కిళ్ళు పెట్టి ఏడ్చేసాడు.

ఇంతకూ ... అల్వానంద స్వాములవారు అవధాన్లగారికి చెప్పిన ఉపాయేమేంది?

ఆ ఉపాయానికీ, ఇంట్లో వాళ్ళు వెతుకుతున్న వస్తువుకూ సంబంధమేంది?

అదే సస్పెన్స్! వెయిట్ అండ్ సీ!

** ** **

ఆరోజే అవధాన్లగారి నాన్న ముచికుంద మాంపాహిగారి తద్దినం.

అవధానిగారు మామూలు పద్ధతిలోనే 'అది' కనిపించలేదని ఏడుస్తూనే స్నానం పూర్తిచేశాడు.

మంత్రం చెప్పడానికి శాపనార్థాల శరభయ్య పంతులు, తోడు బ్రాహ్మడిగా కుప్పిగంతుల కుప్పావధాన్లు వేంచేసారు.

అవధాన్లగారి కుమారుడు క్రిష్ణమూర్తి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాడు. రుక్మిణమ్మ వంట సిద్ధం చేసింది.

ఇక ఆఖరి సారిగా చెయ్యాల్సింది నువ్వుల పచ్చడి. వంట ఇంటి పక్కన వున్న గదిలో అలమారుంది. అలమారులో నువ్వుల డబ్బా వుంది. దాన్ని తీసుకొని రావడానికి వెళ్ళిన రుక్మిణమ్మ రెండు చేతుల్తో డబ్బాను అలమారులోంచి బైటికి తీస్తూ డబ్బా చాటున పడి వున్న ఆ వస్తువును చూసి షాక్ తిన్నట్టు ఫీలైపోయి "యావండోయ్" అని పెద్దగా కేక పెట్టింది.

ఆ కేక విని క్రిష్ణమూర్తి, అవధాన్లవారితోపాటు శంభయ్య పంతులు, కుప్పావధాన్లు కంగారుగా గదిలోకి పరిగెత్తారు.

రుక్మిణమ్మ అలమారులోంచి 'ఆ వస్తువు'ను బైటికి తీస్తూ "ఇదిగోండి మావయ్యగారూ! పోయిందేమోనన్నుకున్న వస్తువు అదృష్టవశాత్తూ సరైన సమయానికి ఠక్కున దొరికింది!" అని 'దాన్ని' అవధాన్లకిచ్చింది.

దొరకదని ఆశ వదలుకున్న ఆ వస్తువును చేతిలోకి తీసుకొంటూ ఆనందం ఓవర్ ఫ్లో అయి "ఓసినా చక్కెర కొండా! ఏడిపించి ఏడిపించి ఇప్పటికి దొరికావుటే!" అంటూ దాన్ని ముద్దు




బాబాగారి భక్తులకు

దీపావళి శుభాకాంక్షలు

ప్రతి రోజు షిర్డీ యాత్ర

EVERY DAY SHIRDI TOUR

By A/c - Hitech - Delux Buses




1. ప్రతి రోజు ఒక్క షిర్డీ మాత్రమే.
2. ప్రతి రోజు షిర్డి, ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం, ఎల్లోరా, ఔరంగాబాద్ (తాజ్‌మహల్)
3. ప్రతి బుధ, శనివారాలలో షిర్డి, అజంతా, ఎల్లోరా, ఘృష్ణేశ్వర జ్యోతిర్లంగం.

నమ్మకమయిన, సుఖ ప్రయాణానికి SVR లో ప్రయాణించండి.

మరిన్ని వివరాలకు

SVR TOURS & TRAVELS

Ameerpet `X' Roads, Hyderabad - 16

Ph: 292444, 295005

## కాకి దుఃఖం

నీ చిలుము గుండె చప్పుడు
వినిపించదు నాకైనా
రక్తలయల్లోని పాటలు వింటున్నావా
మోసపోయావా
సూత్రాలన్నీ తెగి స్ఖలించిన బాధలు
కనురెప్పల్ని మూసుకుంటాయా
* * *
దోసిట్లో గడ్డకట్టిన కన్నీరు
ఈ
కలల్నుంచి తెగిపడిన మాంసం ముక్క
చేదు చేదు చేదు
దారి కరిగి విరిగిపోయావా
* * *
ఎవర్నని ప్రేమించాలి
రెండు దేహాలొదిలిన వూపిరి కాలాలకి
అగ్గిపెట్టాలి
మోసం నీ మోసం నా మోసం
గుర్తెరిగిన మోసం మనందరిదీ
* * *
విహ్వలించావా నమ్మకంతో
* * *
వెన్నెముక తనని ఏ రంపంతో కోసుకుంది
నన్నడగకు
* * *
భాషంతా చెదపురుగు
అసలిది అంతరించిపోతుంది
పెనుగాయమొకటే బ్రతుకు
ఇప్పటికైనా వినిపించావా
* * *
గొంగళి పురుగును
జ్ఞాపకాలపై తిండి కోసం పాకుతూ
అర కన్నీరు
అర మృతి
బాధలు పడినవాడి
కూలిన తొలి నిశ్శబ్దం
* * *
ఇప్పటికిది ఏమీ వినిపించదు — సిద్ధార్థ




పెట్టుకుని ఆనంద బాష్పాలు రాల్చారు అవధానిగారు. ఐదు నిమిషాలపాటు

మరి.. ఇంతకీ .. ఆ వస్తువేంది?

దాని కోసం అవధాన్లగారు ఎందుకంత హంగామా చేసారు!

అది మరేదోకాదు!

అవధాన్లగారి ప్రియాతి ప్రియమైన కౌపీనం!

అంటే.. ఆయనగారి ముద్దుల గోచి గుడ్డన్నమాట!

ఆ గోచి కోసమే ఈ గోలంతా! అప్పటికి వారం క్రిందట తద్దినానికని తెచ్చిన నువ్వులను రుక్మిణమ్మ బాగా కడిగి ఎండ బెడ్తూ నువ్వుల్తోపాటు ఈ గోచిగుడ్డను కూడా కంపు కొట్టకుండా సర్ఫ్‌తో ఉతికి ఆరేసి నువ్వుల డబ్బును అలమారులో పెట్టేటప్పుడు పొరపాటున గోచి గుడ్డను కూడా నువ్వుల డబ్బా చాటున వదిలేసింది. ఆ విషయం ఆమెకు గుర్తులేని కారణంగా అంత గొడవ జరిగింది.

కాగా... అదే గోచి గుడ్డ కోసం అవధాన్లగారు అంత వర్రీ అవడానికి కారణాన్ని ఇక్కడ ముఖ్యంగా చెప్పాల్సుంది.

పదిహేనేళ్ళ క్రితం..!

అదే తద్దినం రోజున అవధాన్లగారు ఉడతను హత్యచేసి పాపం అంటకట్టుకున్నాడు.

ఆ పాపం పోవడానికి అల్వానందస్వాములవారు ఓ ఉపాయం చెప్పాడు.

ఆ ఉపాయం ప్రకారం అవధాన్లగారు ఏ మడి పంచెను తీసుకోడానికి దొడ్లోకి వెళ్ళి ఉడతను చంపాడో అదే పంచెను పదిహేను ముక్కలుగా చేసి పదిహేను సంవత్సరాలపాటు అదే తద్దినం రోజున ఆ పంచె ముక్కలను గోచీలుగా పెట్టుకుంటూ ఆఖరిసారి తద్దినం పెట్టిన తరువాయి చివరి పదిహేనో గోచీని భద్రంగా దాచి పెట్టి చచ్చేటప్పుడు అవధాన్లు ఆ ఆఖరి గోచీని మెడకు చుట్టుకొని చావాలి. అలా చస్తే స్వర్గము స్తుంది. లేకుంటే నరకానికి వెళ్ళి నానా గడ్డీ తినాల్సొస్తుంది.

ఇదే స్వాములారు చెప్పిన చిట్కా.

పాపం! అవధాన్లగారు గత పద్నాలుగేళ్ళుగా పద్నాలుగు గోచీలను పెట్టుకొని వాళ్ళ డాడీకి తద్దినాలు పెట్టాడు.

కాగా ఈ ఆఖరి గోచీ కనిపించక పోయేసరికి తనెక్కడ చచ్చిం తరువాత నరకానికి వెళ్ళి నానా యాతన అనుభవించలాల్సి వస్తుందోనని భయపడ్డాడు.

అదృష్టం కొద్దీ గోచీ కనిపించినందుకు అపరిమితానందంతో దర్జాగా తద్దినం పెట్టేసారు అవధాన్లగారు.

ఆ రోజు సాయంత్రం పంచలో కూర్చొని గోచీని పదే పదే ముద్దులతో ముంచెత్తుతూ "నా బుజ్జి ముండను భద్రంగా దాచి పెట్టి చచ్చేరోజున మెడకు చుట్టుకొని ఎంచక్కా స్వర్గానికి వెళ్తా!" అనుకుంటూ వడ్రంగి లింగాచార్ని పిలిపించి మంచి జాజి చెక్కల పెట్టె తయారు చెయ్యమని ఆర్డరిచ్చారు అవధాన్లగారు.

"దేనికి బాబయ్యా పెట్టె..?" అమాయకంగా అడిగాడు లింగాచారి.

"కౌపీన సంరక్షణార్థంరా పిచ్చిపక్షీ!" అని గంభీరంగా నవ్వేసారు అవధాన్లగారు.